మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :224 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 12-01-2025 పేజీలు :4 వెల : 2రూ

# కొత్త కంపెనీలు బీర్లు..

- దరఖాస్తులకు త్వరలో నోటిఫికేషన్
- సంస్థల ఎంపికలో పారదర్శకత
- నాణ్యత, ప్రమాణాలకు పెద్దపీట
- ధరలపై కమిటీ సిఫార్సుల పరిగణన
- ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో పరిశీలన
- పెంచాలనే బెదిరింపులకు తలొగ్గం
- సర్కారును నియంత్రించాలని చూస్తే సహించేది లేదు: సీఎం రేవంత్
- ఎక్సైజ్ శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష
- బీర్ల తయారీ నిలిపివేతపై కంపెనీలకు సీఎం పరోక్ష హెచ్చరికలు
- గతంలోని బకాయిలు క్రమంగా చెల్లింపు



హైదరాబాద్, జనవరి 11రాష్ట్రంలో త్వరలోనే కొత్త బ్రాండ్లతో కూడిన బీర్లు రానున్నాయి. ఈ మేరకు బీర్ల ఉత్పత్తి కోసం మద్యం కంపెనీలను ఆహ్వానించాలని.. దరఖాస్తులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరిలోపు కంపెనీలను ఖరారు చేసి, మార్చి నుంచే కొత్త బ్రాండ్లు షాపుల్లోకి వచ్చే విధంగా ముందుకెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదంటూ రాష్ట్రంలోని ప్రముఖ బీర్ల తయారీ కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్(యూబీ) బీర్ల ఉత్పత్తిని నిలిపివేసిన విషయం తెలిసిందే. బీర్ల విక్రయాల్లో ఈ కంపెనీ దాదాపు 70శాతం వాటా కలిగి ఉండటంతో రాష్ట్రంలో త్వరలో బీర్ల కొరత ఏర్పడే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖజానాకు అధిక ఆదాయం కావాల్సినప్పుడల్లా గత ప్రభుత్వం ?మద్యం ధరలు పెంచి వినియోగదారులపై భారం మోపింది. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ధరలు పెంచలేదు. పెంచాల్సిందే అంటూ మద్యం తయారీదారులు పేర్కొనడం.. ప్రభుత్వాన్ని నియంత్రించాలని చూడటమే అవుతుంది. అలాంటి బ్లాక్‌మెయిలింగ్ బెదిరింపులకు ప్రభుత్వం తలొగ్గదు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకొచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని, దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని, ప్రధానంగా కంపెనీల నాణ్యత ప్రమాణాలనూ పరిగణనలోకి తీసుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావివ్వొద్దని అధికారులను సీఎం ఆదేశించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని, నెల రోజుల గడువు ఇవ్వాలని సూచించారు. కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని చెప్పారు. ఇటీవల యునైటెడ్ బేవరేజెస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిందని సీఎం దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని పరోక్షంగా యూబీ కంపెనీని ఉద్దేశించి పేర్కొన్నట్లు తెలిసింది. ప్రత్యామ్నాయ అవకాశాలపై దృష్టి పెట్టాలని అన్నారు.

# సంక్రాంతి నుంచి సంక్షేమరాజ్యం



ఖమ్మం, జనవరి 11 రాష్ట్రంలో సంక్రాంతి నుంచి సంక్షేమరాజ్యం రాబోతోందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం నుంచి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడతామన్నారు. ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు జనవరి 26నుంచి పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఎన్ని లక్షల తెల్లకార్డులైనా ఇస్తామని తెలిపారు. రైతుభరోసా కింద రూ.12వేలు 26 నుంచే ఇవ్వబోతున్నామని తెలిపారు. గ్రామసభల్లోనే కొండలు, గుట్టలు, సాగుచేయని భూములు, రియల్‌ఎస్టేట్‌గా మారిన భూములను గుర్తించి తొలగిస్తామని స్పష్టం చేశా రు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని కూడా 26 నుంచే అమలు చేయబోతున్నాట్లు తెలిపారు. రాష్ట్రంలో భూభారతి చట్టం అమలు కోసం 15వ తేదీ నుంచి 28లోగా విధి, విధానాలను రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. అలాగే భూభారతి కింద రాష్ట్రంలో భూములన్నింటినీ రీసర్వే చేసే ఆలోచనను పరిశీలిస్తున్నామన్నారు. తద్వారా భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్‌పై కేటీఆర్ "లొట్టపీసు కేసు.. లొట్టపీసు ముఖ్యమంత్రి" అంటూ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి స్పందించారు. ఆయన మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తున్నారన్నారు. దీనికి చట్టం, ప్రజలే సమాధానం చెబుతారన్నారు.

# 'గేమ్‌ఛేంజర్' టికెట్ల ధరల పెంపు జీవోను ఉపసంహరించుకున్న రేవంత్ సర్కారు..!



తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో రేవంత్‌రెడ్డి సర్కారు వెనక్కి తగ్గింది. గేమ్ ఛేంజర్ టికెట్ల ధరల పెంపునకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. గేమ్ ఛేంజర్‌కు ఇచ్చిన వెసులుబాటును ఉపసంహరించుకుంటున్నట్లు శనివారం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో టికెట్ల ధరలతో పాటు అదనపు షోలకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొంది. తెలంగాణలో ఇకపై తెల్లవారు జామున స్పెషల్ షోలకు అనుమతి లేదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యం, ఆరోగ్య భద్రత దృష్ట్యా స్పెషల్ షోలకు అనుమతి ఇవ్వబోమని పేర్కొంది.పుష్ప-2 తర్వాత ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ఇకపై తెలంగాణలో టికెట్ల ధరల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని ప్రకటించారు. ఇటీవల

2లో

# హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్ వ్యవస్థ



- ఉత్తమ విధానంపై నివేదిక ఇవ్వండి
- ఆదివాసీ గూడేలకు ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు


హైదరాబాద్, జనవరి 11 భూగర్భంలో విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయడంపై దృష్టి సారించాలని విద్యుత్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అండర్ గ్రౌండ్ విద్యుత్ తీగల ఏర్పాటు, నిర్వహణపై వివిధ దేశాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025'ని శనివారం ఆవిష్కరించిన సీఎం రేవంత్ ఆ తర్వాత విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్యుత్ తీగలతోపాటు అన్ని రకాల కేబుళ్లు భూగర్భంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో అన్నారు. భూగర్భ వ్యవస్థ వల్ల విద్యుత్ చౌర్యం, ప్రకృతి వైపరిత్యాలప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వంటివి ఉండవని పేర్కొన్నారు. అలాగే, రాబోయే వేసవిలో రాష్ట్రంలో ఏ ప్రాంతంలో కూడా విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా డిస్కమ్‌లు సిద్ధం కావాలని ఆదేశించారు. అలాగే, ఆదివాసీ గూడేలల్లో గృహాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను ఉ

2లో


# ప్రతి వారం స్టేషన్‌కు వెళ్లాల్సిన పనిలేదు

హైదరాబాద్, జనవరి 11 పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో సినీ హీరో అల్లు అర్జున్‌కు పెద్ద ఊరట లభించింది. ఈ కేసులో ఏ11గా ఉన్న అర్జున్‌కు ఈనెల 3వ తేదీన షరతులతో కూడిన సాధారణ బెయిల్ ఇవ్వగా నాంపల్లి కోర్టు వాటిలో కొన్నింటిని సడలించింది. ఈ షరతుల్లో కొన్నింటిని సడలించాలని శు

2లో



# ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణం నిర్మాణానికి కేంద్రం ఓకే!



హైదరాబాద్, జనవరి 11 రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణభాగం పనులను కూడా కేంద్రమే చేపట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తన ఆమోదాన్ని సూత్రప్రాయంగా తెలియజేసినట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తరభాగాన్ని కేంద్రం ఆధ్వర్యంలోనే నిర్మిస్తున్న నేపథ్యంలో దానికి సమాంతరంగా దక్షిణభాగాన్ని కూడా నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి లేఖ రాసింది. రహదారికి అవసరమైన భూ సేకరణతోపాటు, సేకరించిన భూములకు చెల్లించే పరిహారంలో రాష్ట్రం వాటాగా 50 శాతం ఇస్తామని తెలిపింది. రహదారి మార్గాన్ని ఖరారు చేసే అలైన్‌మెంట్‌కు, భూసేకరణకు అనుమతి ఇవ్వాలని కోరింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం తాజాగా ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగాన్ని నిర్మించేందుకు అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' (డీపీఆర్)ను రూపొందించేందుకు కన్సల్టెన్సీల ఎంపిక కోసం

2లో

## ‘గేమ్‌ఛేంజర్’ టికెట్ల ధరల పెంపు జీవోను ఉపసంహరించుకున్న రేవంత్ సర్కారు..!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన ‘గేమ్ ఛేంజర్’ మూవీకి ప్రభుత్వం టికెట్ల ధరలతో పాటు అదనపు షోలకు అనుమతి ఇచ్చింది. టికెట్ల ధరలు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ భరత్‌రాజ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ వేశారు. విచారణ జరిపిన కోర్టు.. సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని స్పష్టం చేసింది. నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని.. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని చెప్పింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశిస్తూ కేసు విచారణను వాయిదా వేసింది.

## ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణం నిర్మాణానికి కేంద్రం ఓకే!

గతేడాది నవంబర్ 25న రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది.
డిసెంబర్ 16 వరకు గడవు విధించి, 17న టెండర్ బిడ్‌లను తెరుస్తామని ప్రకటించింది. వివిధ కారణాలతో చివరితేదీ వరకు ఒక్క టెండరూ రాలేదు. దీంతో ప్రభుత్వం మళ్లీ టెండర్లను పిలిచి జనవరి 20 వరకు గడువునిచ్చింది. కానీ, ఈలోపే మళ్లీ ఆ టెండర్లను కూడా రద్దు చేసి.. టెండర్ల నోటిఫికేషన్‌లో పలు మార్పులు చేర్పులు చేసింది. ఫిబ్రవరి 9వ తేదీవరకు టెండర్లను వేసేందుకు అవకాశం కల్పించింది. 10న బిడ్‌లను తెరవనున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగాన్ని నిర్మించేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలోనే.. డీపీఆర్ కోసం ఆహ్వానించిన టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు, అందులో పలు మార్పులను చేసి కొత్త నోటిఫికేషన్ జారీ చేసినట్టు తాజాగా తెలిసింది. ఈ తాజా టెండర్‌ను ఈసారి రాష్ట్ర పరిధిలోని ‘ఈ–ప్రొక్యూర్ మెంట్’ సైట్‌లో కాకుండా ‘గవర్నమెంట్ ఈ–మార్కెట్ ప్లేస్– సెంట్రల్ పబ్లిక్ పోర్టల్’లో అప్‌లోడ్ చేయటం విశేషం. కాగా గతంలో ఈ రహదారి మంజూరైనప్పుడు ప్రాథమికంగా ఖరారైన అలైన్‌మెంట్ ప్రకారం చౌటుప్పల్– ఆమనగల్– సంగారెడ్డి వరకు 189 కి.మీ.ల రోడ్డు ఉండగా.. ప్రస్తుతం దూరం 11 కి.మీ.లు పెరిగింది. తాజాగా ఆహ్వానించిన టెండరు నోటీసులో 200 కి.మీ.ల రహదారికి డీపీఆర్ ఇవ్వాలని పేర్కొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి :** పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ కి చెందిన ఎస్ కె సోహైల్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యశాలలో చికిత్స తీసుకున్నారు. అతను ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహనిధికి దరఖాస్తు చేరుకున్నారు. మంజూరైన నగదు రూ.2,50,000/– లక్షల చెక్కురూపంలో బాధితుడికి శనివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,దొడ్ల వెంకటేష్ లతో కలిసి సిఎంఆర్‌ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, ఖాదర్ బాయ్,బోయ కిషన్,మోజేశ్, భాస్కర్ , ఖలీమ్ ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ బీకే ఎన్క్లేవ్ లో ముగ్గుల పోటీలు....



**నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధిలోని బీకే ఎన్క్లేవ్ లో కేకే డిజిటల్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,బలగం మూవీ ఫేమ్ సంజయ్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ వారితో కలిసి ముగ్గులను వీక్షించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , చంద్రిక ప్రసాద్ గౌడ్, నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుప్రజ, నరేష్ ,శివ ,శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, చందు, కల్పన,లత, లక్ష్మీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్ వ్యవస్థ

చితంగా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ఇక, పదేళ్ల క్రితం మంజూరైన పరిగి 400 కేవీ సబ్‌స్టేషన్ పనులపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనం నిర్మించనున్న నేపథ్యంలో స్టేడియం పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను మరోవైపు తరలించాలని సూచించారు.

# ప్రతి వారం స్టేషన్‌కు వెళ్లాల్సిన పనిలేదు

క్రవారం అర్జున్ తరఫు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. శనివారం దీనిపై విచారణ జరిపిన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ నిమిత్తం ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు హాజరయ్యేందుకు భద్రత పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అర్జున్ న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సినిమా షూటింగ్‌ల కోసం విదేశాలు వెళ్లాల్సి ఉన్నందున అనుమతించాలని కోరారు. ఈ అంశాల్లో పోలీసుల నుంచి బలమైన ప్రతివాదనలు లేకపోవడంతో ఇందుకు సంబంధించిన రెండు షరతులను న్యాయస్థానం సడలించింది. పోలీసులు పూర్తి స్థాయి ఎఫ్ఐఆర్ దాఖలు చేసే వరకు నగరం విడిచి వెళ్లే ముందు చిక్కడపల్లి పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని అర్జున్‌కు సూచించింది. విదేశాలు వెళ్లే ముందు తాను అక్కడ ఎక్కడ ఉంటున్నారో సహా పర్యటన పూర్తి వివరాలను పోలీసులకు తెలియజేయాలని ఆదేశించింది.

## మంజీరా డైమండ్ టవర్స్ లో పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి మంజీరా డైమండ్ హైట్స్, మంజీరా పర్పుల్ టౌన్, మంజీరా డైమండ్ టవర్స్ గేటెడ్ కమ్యూనిటీలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సందర్శించారు. గేటెడ్ కమ్యూనిటీ వాసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్ళుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య, సీసీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం, మంజీరా డైమండ్ టవర్స్ బ్లాక్ సైడ్ గేట్ మూసివేయడం వల్ల రహదారి నిర్మానుషంగా ప్రాంతంగా మారిందని, దుష్ట తత్వాలు మద్యం సేవనానికి ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీసీ రోడ్ల ప్రతిపాదనలు సిద్ధం



కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం, పార్క్ అభివృద్ధి పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ టవర్స్ ప్రెసిడెంట్ ప్రసాద్ , సెక్రెటరీ శ్యామ్ ప్రదన్ , గేటెడ్ కమ్యూనిటీ వాసులు అతుల్, అంకుర్, నటేశాన్, గోవింద రాజు, సంతోష్, రజో, అన్షుమన్, సోమేష్, సీనియర్ నాయకులు సురేష్, రాజు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పెట్ లో జరిగిన హత్య కేసును ఛేదించిన పోలీసులు



**నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి :** మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని హఫీజ్ పేట్ రైల్వేస్టేషన్ వద్ద ఈ నెల 5 న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ మేరకు మియాపూర్ ఏసీపీ నరసింహ రావు, సీఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన కేశవ్ బంగా ( 35) షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఉండేవాడు. అక్కడ పని చేయడం ఇష్టం లేక ఫ్యామిలీని తన వూరిలోనే వదిలేసి హైదరాబాద్ నగరానికి వలస వచ్చాడు. హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ లో ఉంటూ లేబర్ అడ్డాలో రోజు కూలీగా పనిచేస్తున్నాడు. జనవరి 3న పనులు దొరకక పోవడంతో లేబర్ అడ్డా మీద ఉన్న కర్ణాటకకు చెందిన సుమీత్, సునీల్ మదానికర్, ప్రేమ్ సాగర్ నోడిగిలను కలిశారు. అందరూ కలిసి మద్యం సేవించాలని నిర్ణయించుకున్నారు. ఎవరి వద్ద డబ్బులు లేక పోవడంతో మృతుడు కేశవ్ దగ్గర ఉన్న ఫోన్ ఒకరోజులో తిరిగి ఇప్పిస్తామని చెప్పి తాకట్టు పెట్టి మద్యం సేవించారు.అయితే తెల్లవారు పనులకు వెళ్లి వచ్చాక సుమీత్, సునీల్ మదానికర్ లు దగ్గరలోని పార్క్ లో మద్యం సేవిస్తుండగా అక్కడికి వెళ్లిన కేశవ్ బంగా తన ఫోన్ ఇప్పించాలని వారిని కోరాడు. అయితే వారు స్పందించకపోవడంతో వారి ముగ్గురి మధ్య వివాదం తలెత్తింది. అది కాస్త తీవ్రంగా మారడంతో ప్రేమ్ సాగర్ కు ఫోన్ చేసి పిలిపించిన సునీల్, సుమీత్ లు కేశవ్ బంగాను సముదాయించేందుకు ప్రయత్నించారు. కానీ కేశవ్ బంగా వారి పై దాడికి యత్నించారు. దీంతో ముగ్గురు కలిసి కేశవ్ బంగా మీద దాడి చేశారు. అనంతరం అక్కడే ఉన్న సిమెంట్ ఇటుకతో కేశవ్ తలపై మోది హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ముగ్గురు నేరస్థులు సుమీత్, సునీల్ మదానికర్, ప్రేమ్ సాగర్ నోడిగిలను అదుపులోకి తీసుకున్నారు.

## శ్రీనిధి విశ్వవిద్యాలయంలో ఘనంగా రంగ్ మంచ్

**పోచారం జనవరి 11 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని శ్రీనిధి విశ్వవిద్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా రంగ్ మార్చ్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రంగోలి పోటీల్లో విద్యార్థులు తమ కళా ప్రతిభను ప్రదర్శించడం జరిగింది, విద్యార్థులు నృత్య ప్రదర్శనలను వీక్షకులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్మిక గ్రామానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనిధి విశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ ప్రొఫెసర్ నరసింహారెడ్డి. మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రత్యేక అభిరుచులపై పెట్టాల్సిన అవసరం ఉంది గుర్తుచేయడం జరిగింది. యూనివర్సిటీ బీమ్ డాక్టర్ కార్తికేయన్ మాట్లాడుతూ సాంస్కృత కార్యక్రమంలో విద్యార్థుల పాత్ర యొక్క ఆవశ్యకతను క్లుప్తంగా విద్యార్థులకు వివరించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు యూనివర్సిటీ రిజిస్టర్ వివిధ శాఖల అధిపతులు, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఘట్కేసర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 6 వ వార్షికోత్సవం









## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి డిఆర్ డిఏ శాస్త్రవేత్త డా. యోగేష్ కె. వర్మ

హైదరాబాద్, 11 జనవరి 2025 (నమస్తే హైదరాబాద్) : ఘట్కేసర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 6వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డి ఆర్హాడి ఏ శాస్త్రవేత్త డా.హాయోగేష్ కె. వర్మ,హాఆర్ఎఫ్ సీకర్స్ ల్యాబొరేటరీలో డివిజన్ అధిపతి హాజరయ్యారు.హా

ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిహా మాట్లాడుతూ.. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు మరియు సమాజ సేవా దృక్పథం పెంపొందించడానికి డిపిఎస్ ఘట్కేసర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.డాక్టర్ యోగేష్ కె. వర్మ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలో యువత ఉత్సాహాన్ని గుర్తించడం మరియు విద్యా రంగం లో వారి పాత్రను వివరించారు.హా

హాకార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి.హాహాఈ వేడుకలో ముఖ్య ఆకర్షణగా నిలిచింది విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని ప్రతిభింభించే నృత్యం మరియు కార్యక్రమ ముగింపు నృత్యం, ఇది సమాజానికి సందేశమిచ్చేలా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్యాలు, కృషి ప్రస్ఫుటంగా కనిపించాయి.హా

విద్యార్థుల విద్యా, క్రీడా మరియు ఇతర రంగాలలో ప్రదర్శించిన ప్రతిభకు అవార్డులను ప్రదానం చేశారు ఎమ్మెల్యేహా మామిడాల యశస్విని రెడ్డి, డాక్టర్ యోగేష్ కె. వర్మ, రాఘవేంద్ర రెడ్డి మచ్చ,హా ప్రిన్సిపాల్ నీతు గుప్తా పూరి విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారికీ ఉత్తమ భవిష్యత్కు శుభాకాంక్షలు తెలిపారు.హా హాహాఈకార్యక్రమంలోహాహాడిపిఎస్ ఛైర్మన్ రాఘవేంద్ర రెడ్డి మచ్చ, డైరెక్టర్లుహావిజయపాల్ రెడ్డి, రాధికా రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## 13వ వార్డు లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఛైర్పర్సన్




**ఘట్కేసర్ జనవరి 11 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, 13వ వార్డ్ కౌన్సిలర్ జహంగీర్ తో కలిసి 10 లక్షల విలువ చేసే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డి,కౌన్సిలర్లు, సలీం, తదితరులు పాల్గొన్నారు

## 1వ,8వ వార్డ్ సిసి రోడ్, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పావని జంగయ్య

**ఘట్కేసర్ జనవరి 11 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 1వ,8వ వార్డులలో ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, 1వ వార్డ్ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, 8వ వార్డ్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తో కలిసి 20లక్షల విలువ చేసే సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డి,కౌన్సిలర్లు, బండారి ఆంజనేయులు గౌడ్, బేతల్ నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు



## అన్నోజిగూడ తెలంగాణ క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముత్యాల ముగ్గుల పోటీ, విజేతలకు బహుమతులు అందించిన కొండల్ రెడ్డి



**పోచారం జనవరి 11 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్క్ తెలంగాణ క్రీడా ప్రాంగణంలో పోచారం మున్సిపల్ ఛైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు మొదటి బహుమతి శిరీష కు 2,000, 2వ బహుమతి భవానీ కు1,500, 3వ బహుమతి శైలజ కు1,000, 4వ బహుమతి మేఘన కి 1,000 రూపాయలు అందజేశారు.
అనంతరం పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి దానలక్ష్మీ కషయ్య, చింతల రాజశేఖర్, సింగి రెడ్డి సాయి రెడ్డి, అకిటి శైలజ బల్ రెడ్డి, నల్ల వెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, బెజ్జంకీ హరిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, అబ్బవతినీ సరిత, మోటుపల్లి పోచమ్మ , సుర్వి సుధ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, బద్దం మమతా రెడ్డి,నాయకులు అబ్బవతిని నరసింహా, రాజేశ్వర్ రెడ్డి, కె ఎం రెడ్డి, నల్ల వెల్లి మురళి, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, రాఘవేందర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బతుకు దెరువు కోసం వచ్చి కోట్లకు అధిపతి..

బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఒక సాధారణ ఎలక్ట్రీషన్ నాలుగు సంవత్సరాలలో కోట్లకి అధిపతి అయ్యాడు. యూట్యూబ్ పుణ్యమా అని ఏకంగా ఒక కంపెనీని ప్రారంభించి తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు. అతనిలా మీరు కూడా అవ్వాలనుకుంటే.. మీరు పప్పులో కాలేసినట్టే! అసలు ఏం జరిగింది.. అతడు ఆ డబ్బు ఎలా సంపాదించాడు.. ఎలాంటి కంపెనీని ప్రారంభించాడు.. తెలుసు కోవాలని ఉందా అయితే ఈ స్టోరీ చదవాల్సిందే..!సంగారెడ్డి జిల్లాలో పారిశ్రామిక వాడగా పేరుపొందిన ముత్తంగి గ్రామంలో ఉంటున్న సుధీర్ గౌడ్ అనే వ్యక్తి ప్రధాన నేరస్తుడిగా గుర్తించారు పోలీసులు. మెదక్ ప్రాంతానికి చెందిన సుధీర్ గౌడ్ జీవనోపాధి కోసం బీరంగూడలో నివాసం ఉంటున్నాడు. డబ్బు సంపాదన మీద దురాశతో 2014 సుధీర్ గౌడ్ అతని భార్య శ్రీవాణి, అతని తమ్ముడు ప్రభు గౌడ్ ముగ్గురు కలిసి కొత్త వ్యాపారానికి తెరలేపారు.
కల్లులో కలిపే నిషేధిత అల్ప్రాజోలం మత్తు మందును అమ్మే అనుభవంతో 2017 లో కానుకుంటకు చెందిన విశాల్ గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకున్నారు. అతని నుండి అల్ప్రాజోలం తీసుకొని కల్లు దుకాణాలకు సరఫరా చేయడం మొదలుపెట్టారు. 2020లో గుమ్మడిదలకు చెందిన సాయి గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం కొని అమ్మేవాళ్లు సాగించారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం! మస్ట్‌గా ఈ జాగ్రత్తలు తీసుకోండి

హైదరాబాద్, 11 జనవరి 2025: సంక్రాంతి పండుగకు పిల్లలకు వారం రోజుల పాటు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి తమ సొంత ఊళ్లకు తరలివెళ్తున్నారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శించే అవకాశముంది. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ పోలీసులు సూచిస్తున్నారు . సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో హైదరాబాద్ ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది. సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.

# సంస్కృతి టౌన్షిప్ లో ముగ్గుల పోటీలు,విజేతలకు బహుమతులు అందజేసిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి

**పోచారం జనవరి 11 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్షిప్ లో శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం రోజు ఆలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో చిన్నారులు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వివిద రంగులతో ముగ్గులు, కాలాకృతులు వేయడం జరిగింది.ఆలయ కమిటి సభ్యులు ముగ్గులను పరిశీలించి విజేతలను ప్రకటించారు.



ఈ కార్యమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పోచారం మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి.

సంస్కృతి టౌన్షిప్ అధ్యక్షుడు,12వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గుప్త, ఆలయ కమిటి సభ్యులతో కలిసి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి కేశవ వర్ధిని,ద్వితీయ బహుమతి ప్రియా,మూడవ బహుమతి భాను శ్రీ లకు అందజేశారు, చిన్నారుల్లో మొదటి బహుమతి అహల్య కు అందజేశారు.

మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ టౌన్షిప్ ప్రజలు అందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఇలాగే ప్రతీ పండగను సంతోషంగా కలిసికట్టుగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ మేరకు ముగ్గుల పోటీలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను సమకూర్చిన మెట్టు బాల్ రెడ్డి కి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సంస్కృతి టౌన్షిప్ శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ హరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నవీన్ కొక్కిరాల, కోశాధికారి సాయికుమార్, సహాయ కార్యదర్శి కే వి ఎల్ నరసింహారావు,సభ్యులు రామకృష్ణ, అభిలాష్, రాజేశ్వరి, భవాని, సుజాత, వైదేహి, టౌన్ షిప్ ప్రజలు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో 2.20 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన పట్నం మహేందర్ రెడ్డి



**ఘట్కేసర్ జనవరి 11 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన ఘట్కేసర్ మున్సిపాలిటీ లో 2.20 కోట్ల నిధుల తో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, అధ్యక్షుడు ఎం ముత్యాలు యాదవ్.

ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా 18 వార్డుల్లో 2 కోట్ల 20 లక్షల నిధులతో సీసీ రోడ్లు, వీటి రోడ్డులు, యు జి డి లు, స్మశాన వాటికలు, ఇతర పనుల నిమిత్తం ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది అని, ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతి నిమిషం నా వంతు కృషి తప్పనిసరిగా ఉంటుంది అని, గత 5 సంవత్సరాలనుండి అనేక అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని, తెలుపుతూ అభివృద్ధి కి సహకరించిన ప్రజలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు...

ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, వివిధ హోదా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# సోన్‌మార్గ్ Z-మోర్ టన్నెల్ ప్రారంభోత్సవంపై ఒమర్ అబ్దుల్లా పోస్ట్.. ప్రధాని మోదీ రిప్లై ఇదే!



శ్రీనగర్-లడఖ్ జాతీయ రహదారి ప్రాజెక్టులో భాగంగా సోన్‌మార్గ్‌లోని జెడ్-మోర్ టన్నెల్‌ను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం కాశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఆయన రాక కోసం ఇప్పటి నుంచే ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోనామార్గ్‌లో ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. దీని తరువాత, %శ% లో పోస్ట్ చేస్తూ.. టర్నెల్ ప్రారంభోత్సవం తర్వాత, సోనామార్గ్ ఏడాది పొడవునా పర్యాటకం కోసం తెరిచి ఉంటుంది. ఇది ప్రపంచ స్థాయి స్కీ రిసార్ట్‌గా అభివృద్ధి చెందుతుందని వ్రాశారు. దీంతో, శీతాకాలంలో వలసలు నిలిచిపోనున్నట్లు పేర్కొన్నారుసోన్‌మార్గ్‌లోని జెడ్-మోర్ టన్నెల్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దు.. రాజకీయ విభేదాలు మరిచి ప్రధాని రాకకు సన్నాహాలు ఎలా జరుగుతున్నాయనే అంశాన్ని పరిశీలించారు. ప్రధాని పర్యవేక్షణలో కాశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఒమర్ అబ్దుల్లా తన సోన్‌మార్గ్‌లోని కొన్ని క్షణాలను ట్విట్టర్ %శ% ద్వారా పోస్ట్ చేసి, 'ప్రధానమంత్రి రాక కోసం సోన్‌మార్గ్ ఎంత సిద్ధం అయ్యిందో చూడటానికి నేను అక్కడికి వెళ్లాను. జెడ్‌మోర్ సొరంగం ప్రారంభోత్సవంతో సోన్‌మార్గ్‌లో ఏడాది పొడవునా పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దీంతో స్థానికులు ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లాల్సిన అవసరం ఉండదు. అలాగే, ఈసారి కార్గిల్, లేహ్ వెళ్లే ప్రయాణ దూరం తగ్గుతుంది.' అంటూ పేర్కొన్నారు.కశ్మీర్ ముఖ్యమంత్రి పోస్టుపై స్వయంగా ప్రధానమంత్రి ముగ్ధులయ్యారు. సోషల్ మీడియా ఎక్స్‌లో ఒమర్ అబ్దుల్లా పోస్ట్‌పై స్పందిస్తూ, ప్రధాని మోదీ ఇలా వ్రాశారు, 'నేను సోన్‌మార్గ్‌కు వెళ్లడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.మీరు ఈ సొరంగం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ, పర్యాటక రంగానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.' ఇది మాత్రమే కాదు, ఒమర్ అబ్దుల్లా పంచుకున్న వైమానిక ఛాయాచిత్రాలు, వీడియోలను సైతం ప్రధాని ప్రశంసించారు.జెడ్‌మోర్ సొరంగం ప్రారంభోత్సవానికి సోమవారం(జనవరి 13) ప్రధాని మోదీ కాశ్మీర్‌లో పర్యటించబోతున్నారు. మూడు నెలల క్రితమే ఈ టన్నెల్‌ను నిర్మించారు. చివరగా, ఇది ఓపెనింగ్ అవుతుంది. మరోవైపు కశ్మీర్‌లో మరో టన్నెల్ ప్రాజెక్ట్ జోజిలా టన్నెల్ వచ్చే ఏడాదిలోగా పూర్తి కానుంది.

జనవరి 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ %గ-వీశీతీష్ట్ర% సొరంగమార్గాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో గండేర్‌బల్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సొరంగం దగ్గర బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు చేశామని, ప్రధానమంత్రి భద్రతా బృందం తన నిఘాలో తీసుకుంది. శ్రీనగర్‌తో పాటు లోయలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సొరంగం సైట్ ఇప్పుడు సాధారణ ప్రజలకు మూసివేశారు. పోలీసులు, పారామిలిటరీ బలగాలు, సైన్యం పెట్రోలింగ్ ప్రారంభించాయి.

%గ-వీశీతీష్ట్ర% టన్నెల్ ప్రారంభోత్సవం జమ్మూ %-% కాశ్మీర్ అభివృద్ధికి ఒక పెద్ద అడుగుగా పరిగణిస్తున్నారు. ఇది సోనామార్గ్‌లో పర్యాటకాన్ని పెంచడమే కాకుండా స్థానిక ఉపాధి, మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుంది. జనవరి 13న ప్రధాని నరేంద్ర మోదీ ఈ సొరంగమార్గాన్ని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తారని గతంలో చెప్పారు. అయితే తరువాత అధికారులు స్వయంగా శ్రీనగర్‌కు వచ్చి ప్రారంభిస్తారని ప్రకటించారు ప్రధాని పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (%ూ్ూ+%) జనవరి 12న లోయకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.

ఈ సొరంగం జమ్మూ కాశ్మీర్ పర్యాటక రంగానికి ఒక వరంగా మారుతుందని భావిస్తున్నారు. శీతాకాలంలో లోయ మంచుతో కప్పబడి ఉంటే, సోనామార్గ్ చేరుకోవడం అసాధ్యం. ఈ సొరంగం ఏడాది పొడవునా సోనామార్గ్‌ను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, శీతాకాలంలో కూడా ఈ ప్రదేశం సహజ సౌందర్యాన్ని ఆస్వాదించడానికి పర్యాటకులకు అవకాశం కల్పిస్తుంది. సొరంగం స్థానిక ప్రజలకు కొత్త ఉపాధి అవకాశాలను కూడా తెరుస్తుంది. ఇది కాకుండా, కాశ్మీర్ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడంలో ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

ఈ సొరంగం భారత సైన్యం, ఇతర రక్షణ దళాలకు ముఖ్యమైన లింక్ అవుతుంది. దీని ద్వారా దేశ ఉత్తర సరిహద్దుకు సైనిక పరికరాలు, సైనికుల ప్రవేశం సులభతరం కానుంది. ప్రతికూల వాతావరణంలో కూడా సైన్యానికి ఈ సొరంగం సురక్షితమైన మార్గం. అధికారుల ప్రకారం, ఈ సొరంగం ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సైన్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై లేటెస్ట్ అప్‌డేట్..




తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై మరో అప్‌డేట్ వచ్చింది. అస్సలు లేనివారికి కొత్త కార్డులు జారీ చేయడంతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో ఫ్యామిలీ మెంబర్ల పేర్లను చేర్చాలని అభ్యర్థిస్తూ పెట్టుకున్న అప్లికేషన్లన సర్కారు ఆమోదించింది. దీంతో దాదాపు 30 లక్షల మందికి కొత్తగా రేషన్ అందనున్నట్లు తెలిసింది. కొత్తగా ఇష్యూ చేయున్న కార్డులపై సీఎం రేవంత్, సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ సంతకాలు ఉంటాయి. జనవరి 26 నుంచి నూతన రేషన్ కార్డ్స్ ఇవ్వనున్నారు. గతంలో ఉన్న పాత రేషన్ కార్డులకు సంబంధించిన వివరాలను కూడా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొత్త రేషన్‌కార్డుకు సంబంధించిన డిజైన్ ప్రక్రియకు ఇంకొంత సమయం పట్టే అవకాశముందని పౌరసరఫరాల అధికారులు తెలిపారు.కొత్త కార్డుల జారీకి అప్లికేషన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు మొన్నామధ్య జరిగిన సామాజిక, ఆర్థిక సర్వేలో పేదల డేటాఉందని.. అందులోనే రేషన్ కార్డులు.. ఉన్నవారి.. లేనివారి వివరాలు ఉందని వివరిస్తున్నారు. ఆ మేరకు అర్హుల లిస్ట్‌ను గ్రామ సభలు, బస్తీ సభల్లో పొందుపరచనున్నారు. కాగా తెలంగాణలో ప్రస్తుతం అన్నపూర్ణ స్కీమ్, అంత్యోదయ కార్డుల కలిపి 89.96 లక్షల మందికి రేషన్?కార్డులున్నాయి. ఆ రేషన్?కార్డుల పరిధిలో 2.1 కోట్ల మంది ఉన్నారు. వైట్ రేషన్ కార్డు ఉన్నవారికి 6 కేజీల బియ్యం అందుతుంది. ఇందులో కేంద్రం నుంచి 5 కిలోలు ఇస్తుండగా, రాష్ట్రం నుంచి 1 కిలో ఇస్తుంది. అన్నపూర్ణ స్కీమ్?కింద ఉన్న 5,416 కార్డులకు 10 కిలోల బియ్యాన్ని రాష్ట్రం ఇస్తుండగా.. అంత్యోదయ కార్డులు ఉన్న 5.66 లక్షల మందికి కేంద్రం 35 కేజీల బియ్యం ఇస్తుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..